# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



శుక్రవారం 03 మే 2024 02 పేజీలు


## ఓటు అనేది ఒక వజ్రాయుధం లాంటిది దాన్ని వాడుకోవడం అందరి బాధ్యత

**.... ఎన్నికల కమిషనర్ నితీష్ వ్యాస్**




**కామరెడ్డి,02మే, సూర్య మేజర్ న్యూస్**

ప్రజాస్వామ్యానికి పునాది వంటిది ఓటు హక్కు ఈ ఓటు హక్కును ప్రతి ఒక్కరు తప్పకుండా వాడుకోవాలని స్వీప్ నోడల్ అధికారి వెంకటేష్ అన్నారు .స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం వాక్ టు పోలింగ్ స్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తక్కువ శాతం వోటింగ్ నమోదైన కామారెడ్డి




పట్టణంలోని 245 పోలింగ్ బూత్ ను సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ గతిని మార్చే ఓటు అనే వజ్రాయుధం మీ చేతిలో ఉందని ఓటు ప్రాముఖ్యతను గుర్తించి ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ఓటు వేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం బాగున్న పట్టణ ప్రాంతాలలో వివిధ కారణాల రీత్యా తక్కువ శాతం ఓటింగ్ నమోదు అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .వేసవి తీవ్రత పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ తక్కువగా నమోదు కావడం వంటి అంశాలలో దృష్టిలో పెట్టుకొని వివిధ వర్గాల అభ్యర్థన మేరకు భారత ఎన్నికల సంఘం ప్రస్తుతము పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఒక గంట ఎక్కువ చేసిందని అన్నారు .వాస్తవానికి సాధారణ ఎన్నికల్లో పోలింగ్ ఉదయం ఏడు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండగా ఈసారి మాత్రం ఉదయం7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని అన్నారు .ఎండలు తీవ్రంగా ఉన్నందున సాధ్యమైనంతవరకు ఉదయం వేళలో ఓటు హక్కు వినియోగించుకోవాలని మీతో పాటు మీ కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు ఓటు వేసేలా అవగాహన కలిగించాలని 100% ఓటింగ్ జరగాలని ఆయన తెలిపారు. అనంతరం ఓటు ప్రాముఖ్యత నేను కచ్చితంగా ఓటేస్తాను అని ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జనార్ధన్ బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రతినిధుల సమక్షంలో రాండమైజేషన్ పూర్తి

**.... జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**కామారెడ్డి, మే 02 ,సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అనుబంధ ర్యాండమెంజేషన్ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఈవీఎం గోదాంలో ఇటీవల హైకోర్టు ఆదేశాల మేరకు రిలీజ్ అయిన 791 ఈవీఎంలతోపాటు రిజర్వులో ఉన్న ఒక 191 కలిపి మొత్తం 990 ఈవీఎం ల అనుబంధ ర్యాండమైజేషన్ ను పూర్తి చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున అదనపు బ్యాలెన్స్ యూనిట్ల అవసరం ఉన్నందున అనుబంధ ర్యానైజేషన్ చేశామని జిల్లా కలెక్టర్ చెప్పారు .ఈవీఎంల మొదటి దశ పరిశీలన బుధవారం ఈసీఐఎల్ ఇంజనీర్లచే పూర్తి చేశామన్నారు .జుక్కల్ కు 319 ఎల్లారెడ్డికి 338 కామారెడ్డికి 333 ఈవీఎంలను కేటాయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల పర్యవేక్షకులు హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమస్యలను పరిశీలకులిని దృష్టికి తేవచ్చు జిల్లా కలెక్టర్




**కామారెడ్డి ,మే 02 , సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలు అయిన కామారెడ్డి జుక్కల్ ఎల్లారెడ్డి బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలోని ఎటువంటి సమస్యలైన ఎన్నికలకు సంబంధించిన దృష్టికి తేవచ్చుని ఫిర్యాదు చేయవలసిన జిల్లా ఎన్నికల అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్జి తివారి ఐఏఎస్ ఈనెల 4న కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఎన్నికలతో ముడిపడిన ఏ విషయమైనా ప్రజలు ప్రజాప్రతినిధులు ఆయా పార్టీల అభ్యర్థులు పరిశీలకులను నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని సందేహాలను నివృతి చేసుకోవచ్చని చేసుకోవడంతో పాటు సలహాలు సూచనలు కూడా అందించవచ్చని ఆయన తెలిపారు. నేరుగా కలవలేని వారు 799 569 2890 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

## కామారెడ్డి మండలంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభం ....డి.ఎస్.ఓ మల్లికార్జున బాబు

**కామారెడ్డి ,మే 02,సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి మండలంలోని అడ్లూరు అడ్లూరు ఎల్లారెడ్డి ఎస్సీ కాలనీలలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా పౌరసరపర్ల అధికారి మల్లికార్జున బాబు అన్నారు గురువారం కామారెడ్డి మండలంలోని అడ్లూరు కామా ఇస్రోజు వాడి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందంతో కలిసి ఆయన పరిశీలించారు వస్తున్నందున కేంద్రాలను ఏర్పాటు చేసి మంచినీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచమని తెలిపారు కాగా జిల్లాలో ఇప్పటివరకు 28189 మంది రైతులు నుండి 342 కోట్ల విలువగల ఒక లక్ష 55 వేల మెట్రిక్ టన్ల ధాన్యం కొనుగోలు చేసి 235 కోట్లు చెల్లించామని ఆయన అన్నారు ఇదే రోజు గత సంవత్సరం యాసంగిలో 45483 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 13 కోట్ల 79 లక్షలు చెల్లించామని గత సంవత్సరంలో పోలిస్తే రికార్డు స్థాయిలో



1,10,000 మెట్రిక్ టన్నుల మేర అధికంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడంతోపాటు ధాన్యం వచ్చిన వెంటనే తూకం వేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తూ వెంట వెంటనే చేసి డబ్బులను రైతుల ఖాతాలో వేస్తున్నామన్నారు రైతులు కూడా ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి తాళ్ళు లేకుండా



17% తేమ మించకుండా నాణ్యత ప్రమాణాల మేరకే ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందవలసిందిగా సూచించారు కేంద్రం నిర్వహకులు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన గోనెసంచులు టార్పాలిన్లు అందించాలన్నారు. పిల్లలకు కూడా ఎటువంటి కట్టింగ్లు చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ఓటు అనేది ఓటు అనేది ఒక వజ్రాయుధం లాంటిది దాన్ని వాడుకోవడం అందరి బాధ్యత

**కామారెడ్డి,మే 02 ,సూర్య మేజర్ న్యూస్**

ప్రజాస్వామ్యానికి పునాది వంటిది ఓటు హక్కు ఈ ఓటు హక్కును ప్రతి ఒక్కరు తప్పకుండా వాడుకోవాలని స్వీప్ నోడల్ అధికారి వెంకటేష్ అన్నారు .స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం వాక్ టు పోలింగ్ స్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తక్కువ శాతం వోటింగ్ నమోదైన కామారెడ్డి పట్టణంలోని 245 పోలింగ్ బూత్ ను సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ గతిని మార్చే ఓటు అనే వజ్రాయుధం మీ చేతిలో



ఉందని ఓటు ప్రాముఖ్యతను గుర్తించి ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ఓటు వేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం బాగున్న పట్టణ ప్రాంతాలలో వివిధ కారణాల రీత్యా తక్కువ శాతం ఓటింగ్ నమోదు అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .వేసవి తీవ్రత పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ తక్కువగా నమోదు కావడం వంటి అంశాలలో దృష్టిలో పెట్టుకొని వివిధ వర్గాల అభ్యర్థన మేరకు భారత ఎన్నికల సంఘం ప్రస్తుతము పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఒక గంట ఎక్కువ చేసిందని అన్నారు .వాస్తవానికి సాధారణ ఎన్నికల్లో పోలింగ్ ఉదయం ఏడు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండగా ఈసారి మాత్రం ఉదయం7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని అన్నారు .ఎండలు తీవ్రంగా ఉన్నందున సాధ్యమైనంతవరకు ఉదయం వేళలో ఓటు హక్కు వినియోగించుకోవాలని మీతో పాటు మీ కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు ఓటు వేసేలా అవగాహన కలిగించాలని 100% ఓటింగ్ జరగాలని ఆయన తెలిపారు. అనంతరం ఓటు ప్రాముఖ్యత నేను కచ్చితంగా ఓటేస్తాను అని ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జనార్ధన్ బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై అవగాహన

**సదాశివనగర్ మే 2 సూర్య మేజర్ న్యూస్**

ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివనగర్ మండలం లోని తుక్కోజివాడి, పద్మాజివాడి గ్రామ ఉపాధి హామీ కూలీలలకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుదం వంటిది ఓటు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరూ తమ విదిగా వోటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. గ్రామంలో 100 శాతం ఓటు హక్కు వినియోగించుకునేల ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. చైతన్యశీలురైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి మూలస్తంబాలు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని యువత విద్యార్థులు,ప్రజలు ఓటరు మహాశయులు ఓటింగ్ రోజు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. భావిభారత నిర్మాణంలో ఓటర్లదే నిర్ణయాత్మక పాత్ర ఓటర్లు చైతన్యవంతులు అయి ప్రజాస్వామ్య పరిరక్షణలో మనం అందరం పాలుపంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎస్.ఆర్.డి సిబ్బంది శివాజీ రావు, హరీష్, క్షేత్ర సహాయకులు శాలు,మదుపల్ల నవీన్,వెంకటేష్,గంగాధర్ రావు,రాయుడు,రాజు,గణేష్,అశోక్ ఉపాది హామీ కూలీలు పాల్గొన్నారు.



## సైకాలజీలో రైతు బిడ్డ దేవరాజుకు పీ.హెచ్డి పట్టా

**లింగంపేట్ 02 సూర్య,మేజర్ న్యూస్**

కృషి ఉంటే మనుషులు సాధించలేనిది ఏదిలేదని రుజువు చేశాడు రైతు బిడ్డ దేవరాజు,ఆయన సైకాలజిస్టులో 5 సంవత్సరాలు పర్యోధన చేసి పీ.హెచ్డీ పట్టా పొందారు.ఏప్రిల్ 30న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ సదస్సులో సైకాలజిస్ట్ వైద్యురాలు స్వాతి చేతుల మీదుగా పీ.హెచ్డి పట్టా అందుకున్నారు. కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన కడారి కాంతం,లక్ష్మీల ద్వితీయ కుమారుడు కడారి దేవరాజ్ తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విద్యార్థులో స్వభావిక గుణాలు వాటి బలాలు,తల్లిదండ్రుల



పాత్ర విద్యార్థులు సాధించాలనే తపన అంశాలను నవోదయ మోడల్,స్కూల్ లలో 8,10 తరగతులు చదువుతున్న విద్యార్థుల ప్రతిభను మార్కులను ఏ విధంగా ప్రభావితం చేయగలవని పరిశోధన నిర్వహించారు.జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని ప్రసంగించి సైకాలజీ విభాగంలో పరిశోధన చేసి పలువురి మన్ననలు పొందారు.సైకాలజిస్టులో పీహెచ్డీ పట్టా అందుకున్న దేవరాజుకు కామారెడ్డి జిల్లాలోని పలువురు తోటి మిత్రులు అభినందించారు.

## నేడే జాబ్ మేళా

### - శ్రావణి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్

**కామారెడ్డి,మే 02 ,సూర్య మేజర్ న్యూస్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రావణి ఐటిఐ కళాశాలలో శుక్రవారం రోజున భారీ ఎత్తున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ డిగ్రీ ఐటిఐ చదివిన నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కంపెనీలకు చెందిన ప్రతినిధులు వారి ఆధ్వర్యంలో కొనసాగుతుందని ఎగ్జామినేలకు రాదలుచుకున్న నిరుద్యోగ యువకులు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు సంప్రదించగలరని ఆయన కోరారు .పూర్తి వివరాలకు 9 9 8 9 8 2 9 2 9 అనే నెంబర్ను సంప్రదించి పూర్తి వివరాలను తెలుసుకోవాల్సిందిగా ఆయనకు కోరారు.

## ఆలయ కోడెలకు, దూడలకు గడ్డి వితరణ

**బిక్కనూర్ మే 02 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో ఉన్న ఆలయ కోడెలకు, దూడల ఆహారానికి గాను దోమకొండ మండల కేంద్రానికి చెందిన పున్న లక్ష్మణ్ అనే భక్తుడు గురువారం 89 గడ్డిమోపులను ఆలయానికి వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అందె మహేందర్ రెడ్డి ఆలయ కోడెలకు గడ్డిని వితరణ చేసిన సందర్భంగా ఆయనను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కోసిన తర్వాత గడ్డిని కాల్చి వేయవద్దని, ఆలయంలో ఉన్న కోడెల ఆహారానికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.



## విద్యుత్ ఏ ఈ పై, ఎస్ఈ ఆగ్రహం అవాస్తవం

**ఎల్లారెడ్డి 02 సూర్య,మేజర్ న్యూస్.**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 33/11 కే వి విద్యుత్ సబ్స్టేషన్ ను బుధవారం కామారెడ్డి జిల్లా ట్రాన్స్కో ఎస్ ఈ రమేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యుత్ ఏ ఈ సత్యనారాయణ గౌడ్ పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వచ్చిన వార్త అవాస్తవం అని విద్యుత్ సరఫరా పై మాత్రమే ఆరా తీయడం జరిగిందని పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి



**బిక్కనూర్ మే 02 సూర్యా మేజర్ న్యూస్:**

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బందికి, జిల్లా విద్యుత్ శాఖసూపరిన్డెంట్ ఇంజనీర్ ఎం రమేష్ బాబు సూచించారు. గురువారం మండలంలోని జంగంపల్లి, బస్వాపూర్ 33/11 కేవీ సబ్ స్టేషన్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్వాపూర్ గ్రామంలో విద్యుత్ అంతరాయం తగ్గించడానికి నూతనంగా ఏర్పాటు చేసిన 11 కెవి టౌన్ లీడర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్వాపూర్ విద్యుత్ సిబ్బందిని ఆయన అభినందించారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని, నిత్యం విద్యుత్తు లైన్లను తనిఖీ చేస్తూ అంతరాయం లేకుండా విద్యుత్ను వినియోగదారుల అందించాలని విద్యుత్ వలన ఎలాంటి సమస్యలను రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ కిరణ్, ఏఈ రామలక్ష్మి, సబ్ ఇంజనీర్ శివతేజ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన డిసిసి ఉపాధ్యక్షుడు



**బిక్కనూర్ మే 02 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ శామర్తి బలరాం భార్య బాలమణి గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి గురువారం బలరాం కుటుంబ సభ్యులకు తన వంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి చేపూరి రాజు, చేపూరి అనిల్, రాజు, రామాంజనేయులు, చామర్తి ప్రవీణ్, మల్లని ప్రమోద్, మైలారం సురేష్, మల్లని స్వామి కార్యకర్తలు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలి

**బిక్కనూర్ మే 02 సూర్య మేజర్ న్యూస్:**

యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలు ముగిసేంతవరకు సైనికుల్లా పనిచేయాలని, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రతినిధి శ్రీరామ్ వెంకటేష్ చెప్పారు. గురువారం మండలంలోని కాచాపూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ విజయానికి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిచేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంశీ, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చికోటి సాయి మణికంఠ, నాయకులు నవీన్ రెడ్డి, మనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు